
2 లో

## ఎంపీ మాగుంట ను కలిసిన మార్కాపురం నాయకులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 12 బుధవారం సంపుటి : 28 సంచిక : 141

# మాజీ సీఎం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మంగళవారం కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాల అనంతరం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని పలు విషయాలు జగనన్న దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో జరిగిన పరిణామాలు, ఓటమికి గల కారణాలను విశ్లేషించారు.ఈ సమావేశంలో అన్నాతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఒంగోలు ఎంపీ మాగుంటను కలిసిన కొనకనమిట్ల టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలం టీడీపీ నాయకులు మంగళవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని ఆయనకార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.మాగుంట ను కలిసిన వారిలో టీడీపీ మండల నాయకులు మూరబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరిక సుక్దేవ్(బూన్), యం.కే.రాజు, టీ.వెంకటరెడ్డి, నరసింహారావు, సాల్మన్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో మరణించిన సోదరులకు నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేపీ


2 లో

# ట్రాఫిక్ కష్టాలు తీరే దారేది ?



## - పట్టించుకోని పురపాలకులు
## - చోద్యం చూస్తున్న అధికారులు

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని శ్రీనివాస ధియేటర్ హాల్ నుండి కంభం బస్టాండ్ వరకు ఉండే ప్రధాన రహదారి నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది.రహదారి కి ఇరువైపుల ద్విచక్ర వాహనాలు,కార్లు నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ ను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్నారు.ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తున్న వ్యాపారస్తులు,దుకాణాదారులను,షాపులు,తోపుడు బండ్లు ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీ మాగుంట ను కలిసిన మార్కాపురం నాయకులు

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా ఒంగోలు వచ్చిన సందర్భంగా మార్కాపురం నియోజకవర్గం నుండి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోదరుడు, పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలోమంగళవారం ఎంపీ మాగుంట కార్యాలయం నందు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీని కలిసిన వారిలో కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మార్కాపురం మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, నాయకులు మొద్దు వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఇసుక శేఖర్ రెడ్డి, కాశీ,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, జార్జి కాలేజీ రామాంజులరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన సోదరులకు నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేపీ

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన సోదరులు శీలం లోహిత్ (18),శీలం సాయి (16) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించారు.విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి మంగళవారం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## నీరు..మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం







అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని వేములకోట గ్రామంలో ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో డిజిటల్ గ్రీన్ వారి ఆధ్వర్యంలో రైతులకు నీరు, మట్టి పరీక్షల పై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ జిల్లా కో ఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ మట్టి పరీక్షలు ఎలా తీయాలి, వాటి వలన కలుగు ఉపయోగాలైన నేలలో ఉదజని సూచిక, స్థూల, సూక్ష్మ పోషకాల లభ్యత ఎంత మేర ఉందనే విషయాలు తెలుస్తాయన్నారు. దానిని బట్టి రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి... మట్టిపరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలకు అనుగుణంగా తగు మోతాదులోనే రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడుకోవచ్చని తెలిపారు.తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గడమే గాక, మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి రమేష్, మండలంలోని వీ.ఏ.ఏ లు, వీ.హెచ్.ఏ లు యం.పీ.ఈ.ఓ లు రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి : ఎన్డీఏ కూటమి నేతలు




అగ్ని న్యూస్,అమరావతి:ఎన్డీఏ కూటమి నేతలు అచ్చెన్నాయుడు, పురందరేశ్వరి, నాదెండ్ల మనోహర్ లు మంగళవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. తమ శాసనసభ పక్ష నేత గా చంద్రబాబు నాయుడు ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ లేఖ అందించారు. దీంతో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ ఎన్డీఏ ను ఆహ్వానించనున్నారు.నేడు సీఎంగా చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేస్తారని సమాచారం.




ఎంపిక పై బీజేపీ కసరత్తు అగ్ని న్యూస్,న్యూఢిల్లీ: ఈనెల 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మొత్తం 8 రోజులపాటు సాగే ఈ సెషన్లో తొలి రెండు రోజులు కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణం స్వీకారం చేస్తారు. 26న లోక్సభ స్పీకర్ ఎన్నిక జరగనున్నట్లు సమాచారం. ఎన్డీఏ కూటమిలో కీలకంగా మారిన టీడీపీ, జేడీయూ స్పీకర్ పదవి కోసం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది.

## బీజేపీ ముందు మరో రెండు టాస్కులు

మంత్రివర్గ ఏర్పాటుతో కాస్త ఉపశమనం పొందినా బీజేపీ ముందు మరో 2 పనులు మిగిలి ఉన్నాయి. అవి లోక్సభ స్పీకర్ ఎన్నిక, బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక, ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా కేబినెట్లోకి రావడంతో ఆ పోస్టు ఖాళీగా మారనుంది. నూతన అధ్యక్షుడి ఎంపిక తమ చేతుల్లోని వ్యవహారమే కావడంతో ఆ టాస్క్ పెద్ద కష్టమేం కాదు. కానీ, లోక్సభ స్పీకర్ ఎన్నిక మాత్రం అలా కాదు. ఆ పదవి కోసం ఇటు టీడీపీ , అటు జెడియు పోటీలో ఉన్నాయి.

## చంద్రబాబు ఇంటికి అమిత్ షా!

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం సాయంత్రం లేక రాత్రికి ఆంధ్రప్రదేశ్కు చేరుకోనున్నారు. నేడు ఏపీ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఒక రోజు ముందే ఉండవల్లి నివాసంలో చంద్రబాబుతో షా భేటీ కానున్నట్లు సమాచారం. ప్రస్తుత జాతీయ,రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇద్దరూ చర్చించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈనెల 26 లేక 27న జరగనున్న స్పీకర్ ఎన్నిక, ఎన్డీఏ కూటమివ్యూహాలపై ఆయన చంద్రబాబుతో చర్చించనున్నట్లు తెలియ వచ్చింది.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బైక్ ను ఢీకొన్న కారు.. వ్యక్తి కి సీరియస్



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణ సమీపంలోని ఒంగోలు రోడ్డు చెరువు కట్ట మీద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ పై వెళుతున్న వ్యక్తిని కారు ఢీకొన్న సంఘటనలో బైక్ చోదకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. పొన్నలూరు మండలం పెద్ద వెంకట పాలెం గ్రామానికి చెందిన పరశురాం వైద్యశాలలో పని నిమిత్తం మార్కాపురం వచ్చాడు. తిరుగు ప్రయాణంలో ఒంగోలు వైపు వెళ్తుండగా స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొనట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో పరుశురాంకు తీవ్ర గాయాలు కావడంతో మార్కాపురం వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం,మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పలు రైళ్లు రద్దు..

## మరికొన్ని దారి మళ్లింపు




అగ్ని న్యూస్, విజయవాడ: ఈనెల 21 నుంచి ఆగస్టు 15 వరకు విజయవాడ మీదుగా వెళ్లే 25 రైళ్లు రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. విజయవాడ రైల్వే డివిజన్లో ట్రాక్ నిర్వహణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో పలు రూట్లలో నడిచే రైళ్ల రాకపోకల్లో మార్పులు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈనెల 21 నుంచి ఆగస్టు 15 వరకు విజయవాడ మీదుగా వెళ్లే 25 రైళ్లు రద్దు చేసినట్టు పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 28 వరకు ఎనిమిది రైళ్లు పాక్షికంగా రద్దు చేశారు. 11 రైళ్లను దారి మళ్లించనున్నారు. పాక్షికంగా రద్దు చేసిన రైళ్లను రామవరప్పాడు స్టేషన్ వరకు నడపనున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

## ఈనెల 24 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..!



అగ్ని న్యూస్,న్యూఢిల్లీ: కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరుణంలో.. త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి.కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ఈ క్రమంలో లోక్ సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం,జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క,రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

## మమ్మల్ని ఆదుకోండి..చంద్రబాబు, పవన్ కు ప్రభుత్వ మద్యం షాప్ ఉద్యోగుల లేఖ



అగ్ని న్యూస్,విజయవాడ: ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వ మద్యం షాపులను ఎత్తి వేస్తారనే ప్రచారం పై అందులో పనిచేసేఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా '3600 షాపుల్లో 12వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ షాపులు ఎత్తేస్తే మేం రోడ్డున పడతాం. మాకు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఔట్ సోర్సింగ్ కింద ఉపాధి కల్పించి, ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశిస్తున్నాం అని చంద్రబాబు, పవన్ మమ్మల్ని ఆదుకోవాలి' అని స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగులు లేఖ విడుదల చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జనసేన శాసనసభ పక్ష నేతగా పవన్




అగ్ని న్యూస్,మంగళగిరి : జనసేన శాసనసభ పక్ష నేతగా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళగిరి లోని పార్టీ కార్యాలయంలో శాసన సభ పక్ష సమావేశం జరిగింది. తొలుత పవన్ పేరును ఆ పార్టీ నేత నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించగా మిగతా సభ్యులందరూ ఆమోదించారు. అనంతరం వీరంతా ఎన్డీఏ సమావేశంలో పాల్గొని,ఎన్డీఏ శాసనసభా పక్ష నేత గా చంద్రబాబు నాయుడు ని ఎన్నుకున్నారు.

# ఈనెల 17 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం




అగ్ని న్యూస్,అమరావతి: ఈనెల 17వ తేదీ నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు.మొత్తం నాలుగురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది.మొదటిరోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం,రెండో రోజు స్పీకర్ ఎన్నిక ఉంటుంది.ఎన్నికల హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం ఉపసంహరణ బిల్లు అసెంబ్లీలో పెట్టి ఆమోదించే  అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# జులై 1న ఒక్కొక్కరికి రూ.7 వేలు ఫించన్



## - ఏపీ కొత్త సర్కార్ కసరత్తులు షురూ!

అగ్ని న్యూస్,అమరావతి: ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. వీరి విజయానికి ఎన్నికలకు ముందు కూటమి ప్రకటించిన ఉమ్మడి మేనేఫెస్టో కూడా ఒకకారణం.అందులో ఫించన్ల పెంపు అంశం సామాన్యుడిని అమితంగా ఆకర్షించిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని హామీనిచ్చాయి.ఏప్రిల్‌నెల నుంచే పెరిగిన సామాజిక భద్రత పింఛన్లను అందిస్తామని హామీ ఇచ్చింది. పెరిగిన పింఛన్ జులై 1వ తేదీనఅందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65.30 లక్షల మంది పింఛను లబ్ధిదారులుండగాఇప్పటి వరకు పింఛను నగదు చెల్లింపులకుగాను నెలకు రూ.1,939 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తూ వచ్చింది.ఏప్రిల్ నుంచే రూ.4 వేల పింఛను పెంపు అమలు చేస్తే ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున జులై 1న పింఛను పంపిణీ చేయవల్సి ఉంటుంది. పెరిగిన పింఛను రూ.4 వేలుతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.1000 చొప్పున రూ.3 వేలు మొత్తం కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7 వేలు పంపిణీ చేయనున్నారు. మరోవైపు దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున పింఛను జులై 1న పంపిణీ చేయడానికి రూ.4,400 కోట్లు అవసరం అవుతాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆగస్టు నుంచి అయితే నెలకు రూ.2,800 కోట్లు వ్యయం అవుతుందని లెక్కగట్టిన అధికారులు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందించనున్నారు.దివ్యాంగ పింఛనుదారులు రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఉన్నారు. వీరికి ప్రస్తుతం రూ.3 వేలు పింఛను అందిస్తున్నారు. వీరి పింఛనును రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు, కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలపింఛను అందిస్తామని కూటమి మేనేఫెస్టోలో పేర్కొంది. వీరందరి వివరాలను వైద్యశాఖ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కూడా 50 ఏళ్లకే పింఛను అమలు చేస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఈ సామాజిక వర్గాల్లో 50 ఏళ్లు పైబడిన వారు ఎంత మంది ఉన్నారు, అనే వివరాలను కూడా సమీకరిస్తున్నారు. రేపు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మంత్రి మండలి కూర్పు జరుగుతుంది. ఆ తర్వాత రాష్ట్రంలో కూటమి సర్కార్ పాలన కొనసాగుతుంది.అనంతరం జులై 1న పింఛను పంపిణీ సాధ్యాసాధ్యాలపై సర్కార్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:త్రిపురాంతకం మండలం కేసినేనిపల్లి ఫ్లైఓవర్ వద్ద లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తి ఆర్మీ జవాన్ ఓబులేసు (35) మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఇతడిది పోరుమామిళ్ల గ్రామమని, బంధువులకు సమాచారం అందించినట్లు ఎస్సై సాంబ శివరావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

క్రమశిక్షణాయుతమైన
విద్యకు ఖచ్చితమైన భరోసా...



Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

| INTERMEDIATE | DEGREE COURSES | PG COURSES |
|---|---|---|
| M.P.C, C.E.C | B.Sc, B.C.A | M.Sc |
| Bi.P.C, H.E.C | B.Com, B.A | M.Com |
| M.E.C, M.L.T | | |



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)